క్లుప్తంగా

విజయ దుందుభి మోగిద్దాం



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

మద్దిపూడి: పోలింగ్‌కు ఇంకా ముప్పై రోజుల సమయం ఉందని, నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా సైనికుల్లా కష్టపడి పనిచేస్తే విజయదుందుభి మోగించగలమని వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన మద్దిపూడిలో చెవిరెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా మండల వైసీపీ శ్రేణులు వారికి పూలమాలలతో ఘనస్వాగతం లభించింది. చెవిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనతసీఎం జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, దొద్దాలి మల్లికార్జున రావు, మాకినేని సుధారాణి వెంకట్రావు. బోగస ముద్రం విజయభాస్కర్ రెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, బోద రమణా రెడ్డి, బీపీ భాస్కర్‌రెడ్డి, మాచేపల్లి నాగయ్య, మొల్లల శివరామిరెడ్డి, పూనూరి సంజీవరెడ్డి, కె. భాస్కర్, వనిపెంట మల్లికార్జున రెడ్డి, ఇనుకొల్లు శ్రీనివాసరెడ్డి, ఐ. మాదిరెడ్డి, కె. ఇజ్రాయిల్, గురిజాల యోబు, బి. నర్సింహారావు, సీహెచ్ వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు.

మనస్పర్థల వల్లే టీడీపీకి నాడు లాభం



స్వాగతం పలుకుతున్న నాయకులు

కొండపి (మద్దిపూడి): కొండపి నియోజకవర్గంలో 2 రెండు పర్యాయాలు టీడీపీ గెలిచిందంటే అది వాళ్ల గొప్పకాదని.. వైఎస్సార్ సీపీలో నాయకుల చిన్నచిన్న మనస్పర్థల వల్లేనని ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరెడ్డి అన్నారు. శనివారం కొండపి- టంగుటూరు రోడ్డు భారత్ పెట్రోల్ బంకు సమీపంలో పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో చెవిరెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెవిరెడ్డి మాట్లడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని నమ్మి రాజకీయంలోకి తీసుకొచ్చారని.. అప్పటినుంచి ఇప్పటివరకు వారి అడుగుజాల్లో నడుస్తున్నానన్నారు. మంత్రి సురేష్ మాట్లడుతూ, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రావడం మన అదృష్టం అన్నారు. మండల అధ్యక్షుడు కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ మురళి, కొండపి సొసైటీ అధ్యక్షుడు ఉపేంద్ర, రాష్ట్ర సహాయ కార్యదర్శి పిచ్చిరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ అరుణ, వెంకటాద్రి, వైస్ ఎంపీపీలు కోటరాజు, ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, వేముల రమేష్, దివి శ్రీను, సుబ్బారావు, పెదకండ్లగుంట సర్పంచ్ భువనగిరి సత్యనారాయణ పాల్గొన్నారు.

టాపర్‌గా నిలిచిన మోడల్ స్కూల్ విద్యార్థిని



అబీదా

ఉలవపాడు: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ప్రకాశం ,నెల్లూరు రెండు జిల్లాల మోడల్‌స్కూల్‌లకు టాపర్‌గా ఉలవపాడు మండలం వీరేపల్లి మోడల్‌స్కూల్ విద్యార్థిని షేక్ అబీదా నిలిచింది. ఉలవపాడు గ్రామానికి చెందిన అబీదా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపీసీ చదువుతూ గురువారం విడుదల చేసిన ఫలితాలలో 1000 మార్కులకు గాను 976 మార్కులు సాధించింది. రెండుజిల్లాల పరిధిలోని మోడల్ స్కూల్‌లలో ఈ విద్యార్థిని ప్రథమస్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థినిని మోడల్ స్కూల్ సిబ్బంది, తల్లితండ్రులు అభినందించారు.

ఎన్నికల విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

కనిగిరి రూరల్: ఎన్నికల విధుల్లో పోలింగ్ సిబ్బంది పాత్ర కీలకమని, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ అన్నారు. స్థానిక పాఠశాల ఆవరణలో శనివారం పీఓ, ఏపీఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ జాన్ ఇర్విన్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచించిన నియమ నిబంధనావళిని కచ్చితంగా పాటించాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూని ట్లు, వీవీప్యాడ్‌ల మిషన్లు ఎలా పనిచేయాలి, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ బూత్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

మాలకొండ ఆదాయం రూ.9,42,577

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.9,42,577 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.22,600, తలనీలాలు రూ.39,275, ప్రత్యేక దర్శనం రూ.2,96,500, లడ్డుప్రసాదాలు రూ.2,27,065, అన్నదానం రూ.2,92,807, రూమ్‌అద్దెలు రూ.31,960 వచ్చినట్లు పేర్కొన్నారు.

కొండపిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేయాలి



టంగుటూరులో ఎంపీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను గజ మాలతో సత్కరిస్తున్న నాయకులు



జరుగుమల్లిలో మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి



జరుగుమల్లి లో చాగంటి ప్రసాధ్ ఆధ్వర్యంలో చేరికలు

- ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
- టంగుటూరులో కార్యకర్తల పరిచయం, ఆత్మీయ విందు

టంగుటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి కొండపిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేయాలని, తద్వారా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తల పరిచయ, ఆత్మీయ విందు కార్యక్రమం నిర్వహించారు. చెవిరెడ్డి మాట్లాడుతూ 2014, 2019 ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే స్వామిని గెలిపించుకున్నా నియోజకవర్గం అభివృద్ధి చెందలేదన్నారు. కొండపి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఓడిపోలేదని, కానీ టీడీపీ గెలిచిందని, నాయకుల వద్ద సమన్వయ లోపం వలన మనం ఓడిపోయామన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వలంటీరు వ్యవస్థను కొనసాగిస్తామని, వేతనాలు పెంచుతామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ అభ్యులు చేసిన అరాచకాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. వైఎస్సార్ సీపీ రీజనల్ డిప్యూటీ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, జెడ్పీటీసీ మన్నం అరుణ కుమారి, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జరుగుమల్లి: కలసి కట్టుగా పని చేస్తే కొండపిలో వైఎస్సార్ సీపీ గెలుపు సాధ్యమని, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త, ప్రతి నాయకుడు చేయి, చేయి కలిపి ప్రతి ఓటరును బూత్ వద్దకు తీసుకెళ్ళే విధంగా పని చేయాలన్నారు. మనలో బేదాభిప్రాయాలు పక్కన బెట్టి పని చేస్తే కొండపి గెలుపు సునాయాసంగా సాధించవచ్చని తెలిపారు. జరుగుమల్లిలో శనివారం ఆయన పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ జగనన్న ఆదేశాల మేర కొండపి అసెంబ్లీకి వచ్చానన్నారు. నా ఎస్సీ, నా ఎస్టీ అని మిమమ్ములను అక్కున చేర్చుకొనే జగనన్న గెలుపులో అంతా భాగస్వాములు కావాలన్నారు. జగనన్న 130 సార్లు బటన్లు నొక్కి ప్రజలకు మేలు చేశారని.. మీరు రెండు సార్లు బటన్లు నొక్కి గెలిపించాలని కోరారు.

చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ నివాసం ఏర్పరుచుకొని ప్రజలు ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉంటానన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు. మీలో ఒకడిగా పని చేస్తానని, కొండపి నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా చేయాలో చేసి చూపిస్తామని తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిక

చిరికూరపాడు 10వ వార్డు సభ్యులు తగరం పార్దు, మరో 15 కుటుంబాల వారు, చిరికూరపాగడు సింగిల్ విండో అధ్యక్షుడు చాగంటి ప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. మంత్రి ఆదిమూలపు సురేష్ వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు పిన్నిక శ్రీనివాసరావు, కొమ్మాలపాటి మధు, మండల అధ్యక్షుడు బత్తిన మనోహర్, జరుగుమల్లి సింగిల్ విండో అధ్యక్షుడు దగ్గుమాటి బూసిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, కనపర్తి శేషారెడ్డి, గాలి శ్రీను, నాగినేని భాస్కర్, దుంపా అనిల్‌కుమార్ రెడ్డి దగ్గుమాటి శంకరరెడ్డి, కొండూరి ప్రశాంతరెడ్డి చుండి శ్రీనివాసరావు, చందూరి సురేష్, పాలడుగు జగదీష్ పాల్గొన్నారు.

15 కుటుంబాలు చేరిక

చిరికూరపాడులో టీడీపీకి షాక్ తగిలింది. చిరికూరపాడు సింగిల్ విండో అధ్యక్షుడు చాగంటి ప్రసాద్, 10వ వార్డు మెంబరు తగరం పార్దు, నల్లూరి సురేంద్ర, గుంటూరి ప్రసాద్, వరుణ్ ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన 15 కుటుంబాల వారు చంద్రగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డి, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి అభ్యర్థి ఆదిమూలపు సురేష్ సమక్షంలో వైఎస్సార్ కండువా కప్పుకున్నారు.

వారిని నాయకులు ఇరువురు పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో దున్న సుమంత్, తగరం సందీప్, కోట మహేష్, తగరం రమేష్, తగరం బాలరాజ్, తగరం అభి, గద్దల యశ్వంత్, మంగలి సీమూన్, గుండమడుల కొండలరావు, మెడబలిమి క్రాంతి, మెడబలిమి అఖిల్, తగరం జక్రయ్య, కోట జాశ్వ ఉన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం



చట్టుమడుగులో దద్దాల నారాయణను సన్మానిస్తున్న నేతలు



ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరితారెడ్డి

పామూరు: సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందని కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఆయన సతీమణి దద్దాల మంజుభార్గవి అన్నారు. మండలంలోని చట్టుమడుగు, దాదిరెడ్డిపల్లె, వగ్గంపల్లె, భూమిరెడ్డిపల్లె, నిమ్మచెట్లపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పామూరులోని సీఎస్‌పురంరోడ్డు, పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామంలో శనివారం దద్దాల సతీమణి దద్దాల మంజుభార్గవి ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష మొదలుకుని రూ.10 లక్షల పైచిలుకు లబ్ధి జరిగిందని, సంక్షమ పథకాలు కొనసాగాలంటే సీఎంగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా చట్టుమడుగులో దద్దాలను గంటా రమణయ్య, నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్‌బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, ఇర్రి కృష్ణారెడ్డి, చెనికల శ్రీను, కోదూరి రామసుబ్బారెడ్డి, ఒంటేల నాగార్జున, అంచూరి సత్యంరెడ్డి, బద్దిపూడి జార్జి, జ్యోతిరాజ్, పాలేటి ప్రేమ్, గంధం భాస్కర్, చోడుబోయిన సంజీవ్, దూపాటి జగన్, వరికూటి భాస్కర్, బొర్రా నాగభూషణం, దూపాటి సురేష్, హరిబాబు, వి.నరేంద్రబాబు, జయేంద్ర, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: పేదలు బాగుపడాలంటే వారి కోసం నిరంతరం తాపత్రయపడే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 5వ వార్డులో శనివారం ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధి పొందని కుటుంబం లేదన్నారు. గత టీడీపీ హయాం మొత్తం దోచుకో..దాచుకో..తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి, దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, స్థానిక కౌన్సిలర్లు ఎర్రబల్లి దేవరాజ్, నక్కా రామకృష్ణా, రామనబోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పాపసాని కృష్ణారెడ్డి, పులి శ్రీను మూలే యోగిరెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డి, ఎం ఎస్ శ్రీను, వెన్నపూస నారాయణరెడ్డి, రాజారావు, ఎర్రబల్లి మాలకొండయ్య, చిలకలశివరామిరెడ్డి, ఎర్రబల్లి ఆంథోని కరాటపు మనోరమ, దేవమ్మ, నాగేంద్రమ్మ, యోహాను, దాసు, చెంచల ఆదాం తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: సంక్షేమమే ధ్యేయంగా ఐదేళ్లు పాలించిన వైఎస్సార్ సీపీ మరోసారి అధికారంలోకి వస్తుందని పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. మిట్టపాలెం పంచాయతీలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి నాయకులు, కార్యకర్తలతో గెలిచి ఇంటింటికి ప్రచారం చేశారు. గ్రామాల్లో గ్రామ కన్వీనర్లు, బూత్ కమిటీలు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అధిక మెజార్టీతో వచ్చేలా చూడాలన్నారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, సుబ్బరాయుడు, మేకల రాఘవరావు, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షుడు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ఉపసర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, గ్రామ కన్వీనర్లు చిట్యాట నాగార్జున్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: కూటమి నేతల కుటిల రాజకీయాలను నమ్మి మోసపోవద్దని జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని చీర్ల దిన్నె, ఏరువారిపల్లి, పాతపాడు, అట్లావారిపల్లి, నల్లారెడ్డిపల్లి పంచాయతీల్లో కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించి అనంతరం గడప గడపకు వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ పాలన అంతా అవినీతిమయం అని ధ్వజమెత్తారు. జన్మభూమి కమిటీల పేరుతో పచ్చ చొక్కాల వారికే సంక్షేమ పథకాలు అందచేశారని తీవ్రంగా విమర్శించారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో దోచుకో.. దాచుకో.. పంచుకో తప్పా రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామీణ ప్రాంతాలకు ప్రజా పాలన చేరువ చేశారన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందచేసినట్లు చెప్పారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో పేద కళ్లలో సంక్షేమ కాంతులు నింపిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. కరోనా కష్ట కాలంలో సైతం సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. సంక్షేమ లబ్దిదారులంతా త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి దద్దాల నారాయణయాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని కోరారు. నాయకులు మూలే గోపాల్‌రెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి, మూలే మాలకొండారెడ్డి, పాలక సిద్ధారెడ్డి, సర్పంచ్‌లు రవి, మస్తాన్, రావుల తిరుపతయ్య, మూలే గోవిందారెడ్డి, ముద్దా బాలు, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, రామచంద్రాపు హైజక్, మాజీ ఎంపీటీసీ బాల మాలకొండారెడ్డి, రవీంద్రా, నారాయణ, ద్వారశీల చిన వెంకటరెడ్డి, ఓబుల్‌రెడ్డి, గురుస్వామి, పాముల వెంకట సుబ్బయ్య, కె.బాలిరెడ్డి, లక్ష్మీరెడ్డి, నాగిరెడ్డి, ముంగర ఆదాం, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, జయరాంరెడ్డి, బి.చిన మాలకొండయ్య, కర్నాటి వెంకటరెడ్డి, గృహసారధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పామూరులో ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజుభార్గవి



ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం



మిట్టపాలెంలో ప్రచారం చేస్తున్న నిర్వహిస్తున్న మండల నాయకులు

రేపు మండల సమావేశం

సీఎస్‌పురం(పామూరు): మండల సర్వసభ్య సమావేశం స్థానిక పరిషత్ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గంజిగుంట్ల కృష్ణయ్య తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యుడు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరు కావాలని కోరారు.

నేడు ఆత్మీయ సమావేశం

సింగరాయకొం (మద్దిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలో దివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య, వడ్డెరుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. అలాగే అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు.

పొగాకు అత్యధిక ధర రూ. 249



వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్

కొండపి (మద్దిపూడి): స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శనివారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 249 పలికింది. వ్యాపారులు ఎన్.ఎన్.కంద్రిక, పెట్లూరు, వర్ధినేనిపాలెం, జగ్గరాజుపాలెం గ్రామాలకు చెందిన రైతులు 889 బేళ్లను వేలానికి తీసుకొని రాగా, 705 బేళ్లను కొనుగోలు చేయగా 184 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ. 249, కనిష్ట ధర రూ. 220,"సరాసరి ధర రూ. 228.91 పలికింది. వేలంలో 17 మంది వ్యాపారులు పాల్గొన్నారు. ఈ సీజన్ లో ఇదే అత్యధిక ధర అని వేలం నిర్వణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు.

ఆగి సాగిన పొగాకు వేలం

టంగుటూరు: జమ్ములపాలెం, తుమాడు గ్రామానికి చెందిన రైతులు లోగేడుకు సరైన ధర దక్కటం లేదని, తిరస్కరణకు ఎక్కువ అవుతున్నాయని శనివారం వేలం ప్రక్రిత నిలుపుదల చేశారు. అరగంట తర్వాత వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు రైతులతో, వ్యాపారులతో చర్చలు జరిపు వేలాన్ని కొనసాగించారు. పొగాకు బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు వేలం కేంద్రాన్ని సందర్శించి అన్యపదార్థాలు లేకుండా, గ్రేడు మిక్స్ లేకుండా బేళ్లను అందించాలన్నారు.

వైఎస్సార్ సీపీలోకి వలసల పర్వం



వగ్గంపల్లె ఎస్టీకాలనీలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ, ఇతర నాయకులు



నిమ్మచెట్లపల్లె ఎస్సీకాలనీలో



భూమిరెడ్డిపల్లెలో..

- 4 గ్రామాల్లో 181 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

పామూరు: మండలంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసలు రోజురోజుకు జోరందుకుంటున్నాయి. మండలంలోని 4 గ్రామాల్లోని శనివారం పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో టీడీపీకి చెందిన 181 కుటుంబాల టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరగా వారిని కనిగిరి అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవానికి అర్హతే ప్రామాణికంగా పార్టీ, కులం, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వగ్గంపల్లె ఎస్టీకాలనీలో బైరెడ్డి శంకర్‌రెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఎలికా అచ్చయ్య, కందుల శ్రీను ఆధ్వర్యంలో మన్నె వెంకటనారాయణ, చాగని చిన్నికాశిరెడ్డి, సవరం మాలకొండయ్య, నారాయణ, ఇండ్ల అంకమ్మ, రామయ్య, జి.నారాయణ, ఇండ్ల పెద్దరామయ్యలతో పాటు మొత్తం 81 కుటుంబాల టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరగా దద్దాల నారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, ఎంపీటీసీ రెక్కల అనితారెడ్డి, గంటా రమణయ్య, సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, ఎలికా అచ్చయ్య, అంబటి నాగిరెడ్డి, బైరెడ్డి శంకర్‌రెడ్డి, షేక్.బడే పలువురు పాల్గొన్నారు. మండలంలోని నిమ్మచెట్లపల్లె, ఎస్సీకాలనీలో జరిగిన కార్యక్రమంలో పుట్లూరి రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో 42 కుటుంబాలు కరాటపు ఆంథోని, బళ్లారపు నరసయ్య, గంధం జాన్‌వేస్లీ, నాగయ్య, బళ్లారపు మోహన్‌రావు, గంధం తిరిపాలు, ఆశీర్వాదం, శేషం మధు, గంధం బాబు, ఎజ్రయ్యలతో పాటు పలు కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండలంలోని భూమిరెడ్డిపల్లెలో పుట్లూరి రవీంద్రరెడ్డి, బాలిబోయిన మహేష్, శ్రీరాములు, పుట్లూరు మాలకొండారెడ్డి, పి.విష్ణు, మేకనబోయిన క్రిష్ణయ్యల ఆధ్వర్యంలో 33 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. బాలిబోని నరసింహులు, రాయుడు, చిన్నమాలకొండయ్య, బాలిబోయిన లక్ష్మినారాయణ, మాదాల నరసింహులు, బొలిగొర్ల మాలకొండయ్య, పుట్లూరి తిరాపాల్ రెడ్డి, అంకిరెడ్డి, తిరుపాలు, మేకల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరగా దద్దాల కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పుట్లూరి రవీంద్రరెడ్డి, అంబటి తిరిపాలురెడ్డి, బాలిబోయిన శ్రీరాం, పుట్లూరి మాలకొండయ్య, పుట్లూరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.